Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :05 సంచిక : 08 పేజీలు 8 వెల : 5 | బుధవారం 15 జూలై 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9
కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9
Contact : 94401 40418, 63038 17489



2లో..

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం

ఎంఆర్‌వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి..

కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం

ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణచేపడతాం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




# డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ రిజల్ట్స్

నెలవారీ ఆర్థిక నివేదికలతో ఆశించిన పురోగతి

అర్జీల పరిష్కారం, క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పనిసరి

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి

మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో..

వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పన చేశాం. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. సుపరిపాలన అందించేలా ప్రతీ సోమవారం ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలతో పాటు 4 సార్లు మంత్రులు, కార్యదర్శుల సమావేశాలు, 7 సార్లు కలెక్టర్ల సదస్సులు నిర్వహించాం. 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 52 కేబినెట్ సమావేశాల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయింది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితిలో మార్పు తెచ్చాం. దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. వనరుల్ని సమర్థంగా వినియోగించుకోవాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఏపీని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచనతో పనిచేస్తున్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ఇలా అన్ని జిల్లాల్లో అపారమైన వనరులు, పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, గ్రానైట్ , బాక్సైట్ సహా విలువైన వనరులను వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం.




## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి

త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకుంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు..




# బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు

క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల సమాచారం

ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆలస్యం కాకూడదు

అవకాశాలు అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు

2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి నమోదు

ఆర్టీజీఎస్ సమీక్షలో దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

2లో..

రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాల్లో విస్తృతమైన పొటెన్షియల్ ఉందని .. సరైన ప్రణాళిక ద్వారా వీటిని గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సూచనలు ఇచ్చారు. ఈ దేవాలయాలను ఆనుకుని ఆర్థిక కార్యకలాపాలు విస్తృతంగా పెరగాలన్నారు. పర్యాటక కార్యకలాపాలు పెరిగేందుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇక నుంచి అన్ని ఫిర్యాదులకు సంబంధించి క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు




2లో..

## నెలవారీ ఆర్థిక నివేదికతో దేశంలోనే సరికొత్త పరిపాలనా విధానం

'నెలవారీ ఆర్థిక నివేదిక " రూపొందించే వినూత్న విధానాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు

నగర పోలీస్ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష

మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాడ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.



2లో..






2లో..

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు ప్రారంభించాలి..

ఫ్యూచర్ సిటీ-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు

రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



2లో..

## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా

రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు

ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం



న్యూఢిల్లీ:తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్నవరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్య పరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం లోమంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగావరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమైఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతరపరిశ్రమలతోవరంగల్కీలకనగరంగాఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తరతెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండజిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలోఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగావరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉన్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలనిభావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయంనిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు.

## నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా



మహబూబ్‌నగర్:నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు ప్రారంభించాలి..

న్యూఢిల్లీ: రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ రిజల్ట్స్



అమరావతి: డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ రిజల్ట్స్ సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. డేటా డ్రివెన్ గవర్నెన్సు ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. దీని కోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా... నెలవారీ ఆర్థిక నివేదికలను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా రాష్ట్ర పురోగతి కోసం ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఎంఈఆర్‌పై నిర్వహించిన సమావేశంలో సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నెలవారీ ఆర్థిక నివేదికల ద్వారా ఎప్పటికప్పుడు రెవెన్యూ రాబడులను అంచనా వేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అధికారులు, ఉద్యోగుల నెలవారీ పనితీరును, నైపుణ్యాలను కూడా ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని ముందుకు వెళ్తామన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2019-2024 మధ్య అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం రెండేళ్లుగా సమిష్టిగా పనిచేసాం. ప్రభుత్వ ఆలోచనల్ని అధికార యంత్రాంగం సమర్థంగా అమలు చేసింది. క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పుల్ని కొంతవరకు సాధించగలిగాం. మరిన్ని రంగాల్లో మరింతగా మెరుగుపడాలి. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పన చేశాం. తలసరి ఆదాయం, జీఎస్డీపీ లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. సుపరిపాలన అందించేలా ప్రతీ సోమవారం ఆర్టీజీఎస్ నుంచి సమీక్షలతో పాటు 4 సార్లు మంత్రులు, కార్యదర్శుల సమావేశాలు, 7 సార్లు కలెక్టర్ల సదస్సులు నిర్వహించాం. 19 ఎస్ఐపీబీ సమావేశాలు, 52 కేబినెట్ సమావేశాల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. గత పాలనలో ఏపీపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం పోయింది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితిలో మార్పు తెచ్చాం. దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగాయి. వనరుల్ని సమర్థంగా వినియోగించుకోవాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఏపీని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలబెట్టాలనే ఆలోచనతో పనిచేస్తున్నాం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ఇలా అన్ని జిల్లాల్లో అపారమైన వనరులు, పెట్టుబడి అవకాశాలు ఉన్నాయి. రేర్ ఎర్త్ మినరల్స్, సిలికా, గ్రానైట్ , బాక్సైట్ సహా విలువైన వనరులను వాల్యూ అడిషన్ చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఇన్నోవేషన్ ద్వారా మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీ, వనరులు, నాలెడ్జి మన దగ్గర ఉన్నాయి. దానిని అందిపుచ్చుకునే నాయకత్వం మనకు కావాలి. పాలసీలు తీసుకురావటం సులభమే అయినా వాటిని అమలు చేయటమే అత్యంత కీలకం. ఇక నుంచి నెల వారీ ఆర్థిక నివేదికల ద్వారా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ప్రతీ నెలా ఒకసారి కార్యదర్శులు, హెచ్‌వోడీల సమావేశం ద్వారా ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించుకుందాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అర్జీలు వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన**

'గత పాలనలో కొన్ని ప్రభుత్వ శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవటంతో ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు వచ్చాయి. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ ద్వారా ఈ అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించాలి. గత పాలకుల వల్ల రెవెన్యూ శాఖలో అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. భూ వివాదాలకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాల్సి వచ్చింది. పీజీఆర్ఎస్‌లో జీరో పెండెన్సీ అనేది లక్ష్యం కావాలని అన్ని శాఖలకూ నిర్దేశిస్తున్నాను. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కంగుంది, గుటుపల్లి లాంటి ప్రాంతాల్లో భూ సమస్యల్ని పరిష్కరించాం. రీసర్వే ప్రక్రియ ద్వారా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రతీ నెలా 9 తేదీన పంపిణీ చేస్తున్నాం. ఇంకా 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ శాఖలు అర్జీల పరిష్కారం కోసం నిబంధనల్లో మార్పులు తీసుకురావడం, లేదంటే చట్టాలను సవరించే అంశంపై విశ్లేషణ చేయాలి. మెరుగ్గా పనిచేస్తే 15 శాతం వృద్ధి రేటును సాధించే అవకాశం ఉంది. పాలన సులభతరం చేసేందుకు, రెవెన్యూ వసూళ్లు పెంచుకునేలా కొన్ని ఏఐ టూల్స్ కూడా రూపొందించాం. ఈ ఏడాది వివిధ ప్రభుత్వ శాఖల్లో 24 శాతం మేర రెవెన్యూ వసూళ్లు పెరిగాయి. జీఎస్డీపీ వృద్ధిరేటు 2017తో పోలిస్తే గత ఏడాదిలో 20 శాతం మేర పెరిగింది. కీలకస్థానాల్లో పనిచేస్తున్న కొందరు వ్యక్తులు అభివృద్ధి నిరోధకులుగా పనిచేయటం సరికాదని హెచ్చరిస్తున్నానను.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**నాలుగు గోడలు దాటి వెళ్లాలి**

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోనూ పర్యటించాలి. ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి. మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినప్పటికీ విద్యుత్ ఛార్జీలను పెంచలేదు. ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. తొలిసారి ట్రూ డౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయి. ఎల్‌నినో కారణంగా తలెత్తిన తీవ్ర వర్షాభావ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక మంచి అధికారి సమస్యలను పరిష్కారిస్తే...అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చూస్తారనే కోణంలో అందరూ పనిచేయాలి. ముందుచూపుతో అంతా పనిచేస్తేనే మెరుగైన పాలనను, ఫలితాలను ప్రజలకు అందించగలం. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఆగస్టు 14 తేదీన అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం. ప్రతీ నెలా జరిగే మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ఆధారంగా ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు వెళ్దాం. రాష్ట్రాభివృద్ధిలో సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియచేస్తున్నానని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ సమావేశానికి మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు హాజరయ్యారు.

## వైసిపి నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

కాకినాడ: వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే సాయంత్రం పరిస్థితి విషమించడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. తండ్రి మరణానంతరం 1977లో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి విజయం సాధించారు. 1982లో తెదేపాలో చేరిన ముద్రగడ.. 1983, 1985, 1989 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. అనంతరం ఆ పదవితో పాటు తెదేపాకు రాజీనామా చేశారు. ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పార్టీలను ముద్రగడ పద్మనాభం స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొందారు. కాపు ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన ఆయన.. ఆ సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం దీక్ష చేశారు. 2016లో తునిలో కాపు ఐక్య గర్జన సభ నిర్వహించారు.

## ఓటర్ల జాబితా సవరణ సర్ గడువు పొడగింపు 24 వరకు పొడిగిస్తూ ఇసి ఆదేశాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణషెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. సర్ గడువును ఈనెల 24 వరకూ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2026 జులై 1ను అర్హత తేదీగా నిర్ణయించి సవరణ పక్రియను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు బీఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ పక్రియను కూడా పూర్తి చేయనున్నారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం అక్టోబర్ 3, 2026న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా ప్రచురించనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి పక్రియలు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

## వ్యవసాయాధికారి శ్రీహరి హత్య కేసు

**ప్రధాన నిందితుడు హరికృష్ణ కుటుంబంతో ఆత్మహత్య**

ఒంగోలు: ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న హరికృష్ణ, తన కుటుంబంతో కలిసి సింగరాయకొండ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో హరికృష్ణ, అతని భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే, స్థానిక పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. నలుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో.. ఆస్తి కోసం హరికృష్ణ తన సొంత బావ అయిన వ్యవసాయ అధికారి శ్రీహరిని హత్య చేసినట్లు వెల్లడైంది. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరికృష్ణ కుటుంబంతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కాగా.. ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బుచ్చిరెడ్డిపాలెం సీఐ, ఎస్ఐలను నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సస్పెండ్ చేశారు. అలాగే బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన 23 మంది సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. జూన్ 15న బుచ్చిరెడ్డిపాళెం మండల వ్యవసాయాధికారి శ్రీహరిని తన బావమరిది హరికృష్ణ కారులో పెంచలకోనకు తీసుకెళ్లారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యలో శ్రీహరి మృతిచెందారు. గుండెపోటుతో చనిపోయినట్లు చిత్రీకరించారు. ఆయన శరీరంపై గాయాలున్నట్లు మృతుడి బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ మాతంగి శ్రీనివాసరావు పరిశీలించి వెళ్లిపోయారు. కేసు నమోదుగానీ, అనుమానితులను విచారించడంగానీ చేయలేదు. తన భర్త హత్యకు గురయ్యారని శ్రీహరి భార్య లావణ్య పీజీఆర్ఎస్‌లో జులై 6న ఫిర్యాదుచేశారు. దీనిపై ఎస్పీ అజిత.. విచారణ చేయాలని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావును ఆదేశించారు. కుక్కలను చంపే ఇంజెక్షన్లు ఇచ్చి బావమరిది హరికృష్ణ.. ఆస్తికోసం శ్రీహరిని చంపేసినట్లు దర్యాప్తులో వెలుగు చూసింది.

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు



హైదరాబాద్: ఆషాడ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాడ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని

తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు. గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని నగర సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## నెలవారీ ఆర్థిక నివేదికతో దేశంలోనే సరికొత్త పరిపాలనా విధానం



అమరావతి: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటి వరకు అమలు చేయని సరికొత్త పరిపాలనా విధానానికి నాంది పలికిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఆర్థిక నివేదికలు వార్షిక ప్రాతిపదికన మాత్రమే రూపొందించే ఆనవాయితీ ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రతి నెలా "నెలవారీ ఆర్థిక నివేదిక (ఓనీనిబిష్ట్రశ్రీఎ ఇఞనీనినీఎతిఞ ఖీవజూనీతీబి)" రూపొందించే వినూత్న విధానాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ నెలవారీ ఆర్థిక నివేదిక ద్వారా రాష్ట్రంలోని అన్ని శాఖల పనితీరు, ఆదాయ-వ్యయాలు, అభివృద్ధి సూచికలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, లక్ష్యాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవల ప్రభావం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించే అవకాశం లభిస్తుందని వివరించారు. ఇది కేవలం ఒక నివేదిక మాత్రమే కాకుండా, ప్రభుత్వ పరిపాలనకు దిశానిర్దేశం చేసే ప్రామాణిక పత్రంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తన అపారమైన పరిపాలనా అనుభవాన్ని, ఆర్థిక అవగాహనను, భవిష్యత్ దృష్టిని సమన్వయం చేసి ఈ విధానానికి రూపకల్పన చేశారని మంత్రి కొనియాడారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఫలితాల ఆధారంగా తీర్చిదిద్దేందుకు ఈ నివేదిక కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

## 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

అమరావతి: దీర్ఘకాలికంగా నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని గ్రామాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. తాజాగా వందేళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని పుల్లడిగుంట గ్రామ ప్రజలందరి సమస్యను తీర్చింది. ఈ గ్రామంలో ఉన్న 201 కుటుంబాలకు సంబంధించిన ఇళు అన్ని కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. వందేళ్ల క్రితమే ఈ గ్రామంలో ఇళ్లు నిర్మించుకున్నారు. ఎప్పటి నుండో గ్రామ పంచాయితీకి పన్నులు కడుతున్నారు. చాలా ఏళ్ల కాలం నుండి కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కార్నెపాడు రెవెన్యూ గ్రామానికి హెమ్లేట్ గా ఉన్న పుల్లడిగుంట ప్రజలు తమ సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. తోపు పోరంబోకుగా వర్గీకరించబడ్డ తమ గ్రామం మొత్తం ఉన్న ప్రాంతాన్ని నిషేధిత జాబితా నుండి తొలగించి గ్రామ ప్రాంతం గా వర్గీకరించాలని కోరుతూ ఆ గ్రామ పంచాయితీ తీర్మానం చేసి పంపించింది. ఈ సమస్య తీవ్రతను గమనించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు అధికారులతో గ్రామ రికార్డులను పరిశీలించారు. వందేళ్ల నుండి అక్కడ ప్రజలు ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, 8.51 ఎకరాల్లో ఇళ్లు, అంతర్గత రోడ్లు నిర్మించి ఉన్నాయని రీ సర్వేలో తేలిందని నిర్ధారించారు. ఈ ఇళ్లకు పక్కనే ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజిద్ కూడా ఉంది. వీటితోపాటు ఎకరం 27 సెంట్లు ఖాళీ భూమి కూడా ఉంది. జిల్లా అధికారుల నుండి వచ్చిన నివేదిక ఆధారంగా తోపు పోరంబోకుగా ఉన్న భూమిని గ్రామ ప్రాంతంగా మార్చాలని, ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొనాలని, ఇళ్ల స్థలాలు ఉన్న 8.51 ఎకరాలను నిషధిత జాబితా నుండి తొలగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది.

ఉత్తేజిత దినపత్రిక



# జెడ్పీ హైస్కూల్‌లో మహిళల భద్రతపై అవగాహన సదస్సు

**చిట్వేలి ఉత్తేజిత జూలై 14**

రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో, చిట్వేలి మండలం నాగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చిట్వేలి ఈఎస్ఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు, ఇతర నేరాలకు గురైన వెంటనే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ తన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, చట్టం మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని తెలిపారు.

సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులు, వీడియో కాల్స్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు,



వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని, విద్యను, కుటుంబ జీవితాన్ని మరియు భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మహిళలు ప్రయాణాల సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో కుటుంబ సభ్యులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం, వాహనం నంబర్‌ను నమోదు చేసుకోవడం, అవసరమైతే లైవ్ లొకేషన్‌ను షేర్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్, 181 మహిళల హెల్ప్‌లైన్, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫిర్యాదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు.

విద్యార్థులు మంచి నడవడి, క్రమశిక్షణ, పరస్పర గౌరవ భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని, యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఖాజా మొహిద్దీన్, ఏపిఎం చంద్రకళ, మండల ప్రజారోగ్య ఉ విస్తరణ అధికారి ధనలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖారాణి, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దర్శనం, సేవా టికెట్లు, వసతి పేరుతో భక్తులను మోసం చేసిన టీటీడీ మాజీ ఉద్యోగి అరెస్ట్.

**బెంగళూరుకు చెందిన రెండు కుటుంబాల నుంచి రూ.3.20 లక్షలు వసూలు చేసినట్లు వెల్లడి.**

**నిందితుడి ఖాతాల్లో సుమారు రూ.85 లక్షల లావాదేవీలు గుర్తింపు.**

**టీటీడీ విజిలెన్స్--తిరుపతి జిల్లా పోలీసుల సంయుక్త చర్యలు.**

**మధ్యవర్తులను నమ్మవద్దని, మ్యూల్ అకౌంట్లపై జిల్లా ఎస్పీ హెచ్చరిక.**

**తిరుపతి ఉత్తేజిత జూన్ 14.**



తిరుమలలో శ్రీవారి దర్శనం, శ్రీవాణి, తోమాల సేవ, సుప్రభాత సేవ, వీఐపీ దర్శనం, గెస్ట్ హౌస్ వసతి కల్పిస్తానని భక్తులను నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న తిరుపతికి చెందిన టీటీడీ మాజీ ఉద్యోగి లిటి. అరుణ్ కుమార్ (26)ను తిరుపతి టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో నిందితుడు గతంలో టీటీడీ ఉద్యోగం నుంచి తొలగించబడినట్లు, 2023లో కూడా ఇదే తరహా మోసాల కేసులో అరెస్టైనట్లు తేలింది. ఇటీవల బెంగళూరుకు చెందిన రెండు కుటుంబాల నుంచి రూ. 3.20 లక్షలు వసూలు చేసినట్లు గుర్తించారు. నిందితుడి బ్యాంకు ఖాతాల్లో గత ఏడాది కాలంలో సుమారు రూ. 85 లక్షల లావాదేవీలు జరిగినట్లు గుర్తించి, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్, రూ. 99,000 నగదు, మూడు బ్యాంక్ పాస్‌బుక్స్ స్వాధీనం చేసుకున్నారు.

దర్శనం, సేవలు, వసతి పేరుతో మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని, టీటీడీ అధికారిక వెబ్‌సైట్, మొబైల్ యాప్, అధికారిక కౌంటర్ల ద్వారానే బుకింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మరియు టీటీడీ సీవీ మరియు ఎస్వో మురళీకృష్ణ, ఐపీఎస్., మాట్లాడుతూ, మోసగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను "మ్యూల్ అకౌంట్స్"లిగా వినియోగిస్తున్నారని తెలిపారు. "మీ ఖాతాలో డబ్బు జమ చేసి మరొకరికి పంపండి" వంటి అభ్యర్థనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే డయల్-112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఎక్సైజ్ అధికారులకు ఘన సన్మానం చేసిన.... ఎమ్మెల్యే గిత్త.

**నందికొట్కూర్ :జులై, 14 :( ఉత్తేజిత ప్రతినిధి)**

:నందికొట్కూర్ డివిజన్ ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జఫ్రుల్లా సిఐగా పదోన్నతి పొంది డోన్ కు బదిలీ అవుతున్న ఆయనను నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య స్థానిక ఎక్సైజ్ స్టేషన్ నందు సన్మానించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు నాయక్ మరియు సిబ్బంది ఏర్పాటుచేసిన సన్మాన సభకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూర్ ఎక్సైజ్ శాఖలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ నాటు




సారాను అక్రమ మద్యమును,అరికట్టడంలో ఎస్సై గా జఫ్రుల్ల చేసిన సేవలు మరువరాని అన్నారు. ఎక్సైజ్ శాఖలో జఫ్రూలా మొదట కానిస్టేబుల్ గా ఇక్కడే విధుల్లో చేరారు అన్నారు. ఎక్సైజ్ శాఖలో అంచలంచెలుగా ఎదుగుతూ నేడు సీఐగా పదోన్నతి పొందిన జఫ్రుల్ల ను ఎమ్మెల్యే అభినందించారు. ఇదే స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఎస్సైగా పదోన్నతి పొంది కోడుమూరుకు బదిలీపై వెళుతున్న కృపవర కుమారు ని ఎమ్మెల్యే జయ సూర్య, స్థానిక సీఐ రామాంజనేయులు నాయక్, హెడ్ కానిస్టేబుల్ నాయక్ తో పాటు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జమీల్, నందికొట్కూరు మండల ఉపాధ్యక్షులు పబ్బతి జ్యోతి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరైతు పంట నమోదు చేసుకోండి:: సింగిల్ విండో ఛైర్మన్ ఎ. షహబుద్దిన్.



**ఆత్మకూరు ఉత్తేజిత**

ఆత్మకూరు : శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గారి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నేడు ఆత్మకూర్ అగ్రికల్చర్ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూర్ సింగిల్ విండో ఛైర్మన్ ఎ. షహబుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకోవాలని అదేవిధంగా పంటను ఇన్సూరెన్స్ చేసుకుంటే రైతులకు మేలు జరుగుతుందన్నారు. సమావేశానంతరం రైతులకు మందులను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు లలితమ్మ సతీష్ మహేష్ రాజశేఖర్ ఎంపిఇఓ ముర్తుజావలి రైతు సంఘం నాయకులు టపాల్ అష్రఫ్ అలీ, టిడిపి నాయకులు సుబ్బరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ గడువు మరో 10 రోజులు పొడిగింపు...

**తిరుపతి, స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత జూలై 14:**

ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి వివరాల సేకరణ గడువును భారత ఎన్నికల సంఘం మరో 10 రోజులు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో మిగిలిన కొద్దిపాటి వివరాల సేకరణ కూడా నేటితో ముగుస్తుందని చెప్పారు. జిల్లాలో ఇంకా మ్యాపింగ్ కాని 2.02 లాక్స్ మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ధ్రువీకరణ పత్రాల సమర్పణకు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు సంయుక్తంగా ధ్రువీకరించిన ఆచూకీ లేని, వలస వెళ్ళిన, మరణించిన మరియు డూప్లికేట్ ఓటర్ల జాబితాను, ముసాయిదా ఓటరు జాబితాతో కలిపి జూలై 31న ప్రచురిస్తామని వెల్లడించారు. ఎవరి పేరైనా పొరపాటున ఈ జాబితాలో చేరితే, నివాస ఆధారాలతో అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని, పూర్తి విచారణ అనంతరం అధికారులు తుది నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అదనపు గడువును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నర్సింహులు, వివిధ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు మరియు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన, బిజెపి, కాంగ్రెస్, సిపిఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డిపై టీడీపీ కౌంటర్

**గోనెగండ్ల ఉత్తేజిత న్యూస్ :-**



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మండలకేంద్రమైన గోనెగండ్ల టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసిపిని ప్రజలు స్పష్టంగా తిరస్కరించిన వైసీపీ నాయకులు ఇప్పుడు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన వారు ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి చొరవతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, బస్టాండ్ ఆధునికీకరణతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

గంజాహళ్లి గ్రామంలో మట్టి తరలింపు విషయంలో కూడా వైఎస్సార్సీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత శాఖల నుంచి అవసరమైన ప్రభుత్వ అనుమతులు తీసుకున్న తర్వాతే మట్టి తరలింపు జరుగుతోందని, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను అడ్డుకోవాలనే ఉద్దేశంతో కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారమే అధికారులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై అనవసర అనుమానాలు సృష్టించడం వైఎస్సార్సీపీకి అలవాటైందన్నారు. 'నమస్తే ఎమ్మిగనూరు' పేరుతో రాజకీయ డ్రామాలు చేయడం కంటే, వైఎస్సార్సీపీ పాలనలో చేసిన తప్పులు, నెరవేర్చని హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని రాజీవ్ రెడ్డికి సూచించారు ఈ కార్యక్రమంలో టీడీపీ మండలకన్వీనర్ తిరుపతయ్య నాయుడు కృష్ణమా నాయుడు రంగస్వామి నాయుడు మహల్ రహంతుల్లా బేతలా బడేసా టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్ప వరం... గిత్త.

**:- వడ్డేమాన్ - బొల్లవరం గ్రామాలలో సి ఎం ఎఫ్ ఆర్ చెక్కుల పంపిణీ.**



**నందికొట్కూర్, జూలై :14 :(ఉత్తేజిత ప్రతినిధి )**

వివిధ రోగాలతో అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికి పోయిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. మంగళవారం నందికొట్కూరు మండలంలోని వడ్డేమాన్, బొల్లవరం గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ రోగాల బారిన పడి వైద్యం ఖర్చుల నిమిత్తం ఎంతో నష్టపోయి నా వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రవేశపెట్టారన్నారు. వడ్డేమాన్ గ్రామానికి చెందిన బోయ రంగస్వామికి రూ 1,91,916, బొల్లవరం గొల్ల లక్ష్మీదేవికి రూ20,000, జంగం పాడు శివనాయకు రూ 37,179, దామగట్ల కు చెందిన బైరెడ్డి లలితమ్మకు రూ 2,13,916 ల, కోళ్ల బాపురం గ్రామానికి చెందిన డేగ దినేష్ కు రూ 91,819 ల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ ఛైర్మన్,వీరం ప్రసాదరెడ్డి,వడ్డేమాన్ సత్యం రెడ్డి తోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జులై 13 వంద సంవత్సరాలకు వచ్చే రోజున ప్రత్యేక పూజలు

కొత్తపల్లి: ఆత్మకూరు ఉత్తేజిత



కొత్తపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ పార్వతీదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో సామి అమ్మవార్లకు ప్రత్యేకంగా ఈరోజు అభిషేక పూజలు కుంకుమార్చన రుద్రాభిషేకం తదితర పూజా జరిగాయి అనంతరం గ్రామంలోని మహిళలు పిల్లలు పెద్దలు అందరు కలిసి కార్యకర్తలు స్వామి వారికి సమర్పించి దర్శించుకున్నారు. జులై 13.. వందేళ్లకు ఒకసారి వచ్చే రోజుజూలై 13న అత్యంత అరుదైన 'మహాశైవాక్షయోగం' ఏర్పడుతోంది. వందేళ్లకోసారి వచ్చే ఈ రోజున శివారాధన చేయడం వల్ల విశేష ఫలితాలు ఉంటాయని పురోహితులు చెబుతున్నారు. శివాలయాల్లో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం చేయడం వల్ల సకల పాపాలు తొలగి, సుఖసంతోషాలు చేకూరుతాయని సూచిస్తున్నారు. భక్తితో చేసే చిన్న పూజ కూడా శివుడి అనుగ్రహాన్ని కలిగిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వివరిస్తున్నారు.

# వర్షాలు లేక ఎండిపోయిన మొక్కజొన్న, పత్తి,వరి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి:సిపిఐ

కొత్తపల్లి :ఆత్మకూరు ఉత్తేజిత



కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు మొక్కజొన్న వరి పత్తి తదితర పంటలకు వర్షాలు లేనందువలన అధిక ఎండలకు ఎండిపోయినాయి కావున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఈరోజు మండల కేంద్రం అయినా కొత్తపల్లె తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మేడమ్ గారికి రైతుల సమక్షంలో కొత్తపల్లి సిపిఐ మండల కార్యదర్శి కేత్ం వెంకట్ శివుడు యాదవ్ తాసిల్దార్ మేడమ్ గారికి రైతులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. అలాగే కొత్తపల్లె మండలాన్ని తక్షణమే కరువు మండలముగా ప్రకటించాలని ఎమ్మార్వో మేడం గారిని కోరడం జరిగింది. ఇప్పటికే వర్షాలు లేక వేసిన పంటలు పాస్కోలేక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాలెం నాగిరెడ్డి, రమణయ్య, కేత్ం శ్రీనివాసులు, ఆటో బుజ్జన్న, షబ్బీరు ఏఐటిసి కార్యదర్శి భీమలింగం, రైతు సంఘం కార్యదర్శి చిన్న ఏసేపు, లింగమయ్య,బాలకృష్ణ, జయరాం,గోవిందు, వెంకట లింగం,అంజి,లింగేశ్వరుడు , నరసింహుడు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేల్ జీతాలు చెల్లించాలి

ఆత్మకూరు ఉత్తేజిత



డీ ఎ జీతంతో కలపాలి నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలి:. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్కొత్తపల్లి :వీఆర్ఏలకు పే స్కేలు జీతాలు చెల్లించాలని నైట్ డ్యూటీలు రద్దు చేయాలని డి ఏ ను జీతంతో కలపాలని నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని వీఆర్వో అటెండర్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్ తదితర ఖాళీ పోస్టుల భర్తీలో 70% వీఆర్ఏలకు కేటాయించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సిఐటియు కార్యదర్శి రామ్ నాయక్ వీఆర్ఏల సంఘం కొత్తపల్లి మండల నాయకులు కలాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత నేటి వరకు వీఆర్ఏలకు జీతాలు పెంచలేదు ముఖ్యమంత్రులతో పాటు రెవెన్యూ మంత్రులు మారారు ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ వీఆర్ఏల జీతం మాత్రం గొర్రె తోక బెత్తెడులా ఉన్నది. గత 10 సంవత్సరాలుగా జీతాలు పెంచలేదు డిఏ ఎత్తివేశారు పని భారం మాత్రం రెట్టింపు చేశారు ఈ కాలంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు అనేక రెట్లు పెరిగాయి ప్రభుత్వం ఇస్తున్న 10,500 తో వీఆర్ఏ కుటుంబాలు గడవక పస్తులతో బ్రతుకుతున్నారు గతంలో వైసిపి ప్రభుత్వం వేతనాలు పెంచుతామని మాట ఇచ్చి మాట తప్పారు నేడు రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వీఆర్ఏలకు వేతనాలు పెంచి వారి సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం చేశారు కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిపోతున్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ పెట్టడం లేదు తెలంగాణ లో అమలవుతున్న విధంగా వీఆర్ఏలకు పేస్కేల్ జీతాలు చెల్లించాలని అర్హత ఉన్న వీఆర్ఏలను వన్ టైం సెటిల్మెంట్ ద్వారా విఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలి నిబంధనలకు విరుద్ధంగా విధించిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలి డి ఏ జీతంతో కలపాలి వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్ మరియు విఆర్వో కాళీ పోస్టుల భర్తీలో 70% పోస్టులను వీఆర్ఏలు కేటాయించాలని కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని పై సమస్యల సాధన కోసం జూలై 30వ తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం నాయకులు విజయుడు అమ్మని ముర్తుజా శీను మియ్యసావు లక్ష్మన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని ఆత్మకూరు =.ణవా కు వినతిపత్రం



ఆత్మకూరు ఉత్తేజిత

ఆత్మకూర్: వెలుగోడు పట్టణంలోని భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంచాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవో వినతి పత్రాన్ని తీసుకొని సదరు వినతిపత్రం ఇచ్చిన పేద ప్రజల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 1706 లోని విస్తీర్ణం 333 - 59 ఎకరాల భూములపై విచారణ జరిపించి భూములను నిజమైన పేదవాలను గుర్తించి వారికి అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు అదేవిధంగా ఇంటి నివాస స్థలాలకు అర్జీలు ఇచ్చుకొని వారు ఎవరైనా ఉంటే వారు కూడా అర్జీలను ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు .అనంతరం అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వై నరసింహులు అఖిల భారత రైతుకుల్లు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె ఆనందరావు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కోశాధికారి కే లాలూ నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలను గుర్తించి ప్రతి పేదవారికి భూసంస్కరణ చట్టం ద్వారా కోనేరు రంగారావు సిఫారసుల మేరకు ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకురముల భూమి పంచాలని వారు కోరారు. వెలుగోడు గ్రామంలో ఉన్నటువంటి భూములను ప్రభుత్వ ఉన్నత అధికారులు మరియు ప్రజాస్వామిక వాదులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి అక్రమ దారులు ఆక్రమించుకున్న భూములను పరివేక్షించి రికార్డుల పరిశీలించి గుర్తించిన మిగులు భూములను అర్హులైన నిరుపేదలకు పంచాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం వెలుగోడు మండల కమిటీ నాయకులు వడ్ల హుస్సేన్. ఇప్ప రుద్ర ముని. ఎం నాగ స్వామి నాయక్. చిన్న జబ్బు రున్ని సా . ఉషన్ నమ్మ .ఎస్ లక్ష్మి భాయ్ ఆర్డిఓ గారిని కలిసిన వారిలో 25 మంది ప్రజలు పాల్గొన్నారు

# ప్రజలలో నుండి ఉద్భవించిన నాయకుడు పవన్ కళ్యాణ్..........మండలాధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి**

**ప్రజా నాయకుడికి ఎల్లవేళలా ప్రజల ఆశీస్సులు.......... పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి**

**జనసేన రథసారథి ఆరోగ్యంగా ఉండాలని పూజలు**

రేణిగుంట ఉత్తేజిత జూలై 14.



రాష్ట్ర ప్రజల అభివృద్ధి ప్రదాత ప్రజా నాయకుడు జనసేన పార్టీ అధినేత రథసారథి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్నతోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి జన సైనికులతో కలిసి శివాలయంలో పూజలు నిర్వహించారు. సోమవారం పరమశివుడికి అత్యంత పవిత్రమైన రోజు కావడంతో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిన్న తోటి నాగరాజు, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీకాళహస్తి రోడ్డు నందు గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నతోటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన శ్రామికుడు అని అన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం నిరంతరం పోరాడే యోధుడని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ముంబైలో జరిగిన శస్త్ర విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశీస్సులు ఉన్నంతకాలం అధినాయకుడుకు ఏమి కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి,మండల ఉప అధ్యక్షులు దేవలం జగదీష్,పార్థ సారథి , ఐటీ కో ఆర్డినేటర్ దీన దయాల్, సీనియర్ నాయకులు త్యాగరాజు, వార్డ్ మెంబెర్ సీనియర్ న్యాయవాది మహబూబ్ బాషా, రమేష్ రెడ్డి ,మునికృష్ణ ,సలీం ,రమేష్ ,శేఖర్ ,నాగప్ప ,సతీష్ ,వీరామహిళలు గంగ,సాయి పూర్ణిమ, అదేమ్మ ,సుజాత మరియు జనసైనికులు, వీరామహిళలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నామ్స్టే' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత...జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్.**

తిరుపతి, స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత జూలై 14:



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నామ్స్టే' కార్యక్రమాన్ని పారిశుద్ధ్య కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. స్థానిక పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించిన నామ్స్టే దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ పరిశు భ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సామాజిక, ఆర్థిక భద్రత కోసమే ఈ పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు, రక్షణ పరికరాల ( పి పి ఈ కిట్లు) పంపిణీతో పాటు రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. అలాగే, వ్యర్థాల సేకరణ వాహనాల కొనుగోలుకు రూ. 5 లక్షల వరకు వడ్డీ రాయితీ రుణాలు, వారి పిల్లలకు 10వ తరగతి వరకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్లు అందుతాయని స్పష్టం చేశారు. అర్హులైన వారంతా తమ ఆధార్, బ్యాంక్ వివరాలతో పంచాయతీ కార్యదర్శుల వద్ద వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.

?అనంతరం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని కార్మికులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి సుశీల దేవితో కలిసి కార్మికులకు కొబ్బరి నూనె, డెటాల్, సబ్బులు, మాస్కులు తదితర భద్రతా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ సురేష్ నాయుడు, ఇతర అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# సర్ గడువు ను మరో మూడు నెలలు పొడిగించాలి- సిపిఐ

బేతం చెర్ల : ఉత్తేజిత ప్రతినిధి

: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ గడువును మరో మూడు నెలలు గడువు పొడిగించాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బేతంచర్ల తాసిల్దార్ నాగమణి,కి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అని అన్నారు. సమగ్ర సవరణ ప్రక్రియలు అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాల నుండి తొలిగిపోతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి తిరుమలేష్,దస్తగిరి,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్,ఎల్ కృష్ణ,గోపి,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

ఉత్తేజిత శ్రీశైలం ప్రతినిధి

జులై 14 వ తేదీన లోకకల్యాణం కోసం దేవస్థానం లోఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.

ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.

కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.

ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.

తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.

# తిరుపతి జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం...

**పాఠశాల ఆరోగ్య పరీక్షలు (0--18 సంవత్సరాలు)...**

**38 ఆరోగ్య పరిస్థితుల గుర్తింపు -- ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య భద్రతే లక్ష్యం...**

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్.**

?తిరుపతి, స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత జూలై 2026:



తిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా త్వరలోనే ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్ తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో దీనికి సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం 2,35,745 మంది చిన్నారులకు వైద్య బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడించారు. ఇందుకోసం సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ పూర్తయిందని తెలిపారు.

?ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులలో పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, బాల్య వ్యాధులు, ఎదుగుదల లోపాలు అనే నాలుగు ప్రధాన విభాగాల కింద మొత్తం 38 రకాల ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తిస్తారు. ముఖ్యంగా గుండె లోపాలు, పెదవి చీలిక, రక్తహీనత, చూపు, వినికిడి లోపాలు, మాట ఆలస్యం కావడం వంటి సమస్యలు ఉన్నట్లు తేలితే, ఆ చిన్నారులను జిల్లా ముందస్తు సహాయ కేంద్రానికి లేదా ఉన్నత ఆసుపత్రులకు పంపి ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా చికిత్స, శస్త్రచికిత్సలు, పునరావాస సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

?ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్, కార్యక్రమ అధికారి డా. రెడ్డి ప్రసాద్, సహాయ కేంద్ర మేనేజర్ డా. ఆర్. గుణశేఖర్, ఆరోగ్య సిబ్బంది రత్నాకర్, సుబ్బరాజు, వెంకటేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు భారంగా బీమా ప్రీమియం...

**పంటల బీమా ప్రభుత్వమే చెల్లించాలి... సిపిఎం**

దేవనకొండ జూలై 14( ఉత్తేజిత)



వర్ష బావ పరిస్థితులు, గత కొన్ని ఏళ్లు గా వ్యవసాయానికి తీవ్ర ఆటంకాలు ప్రకృతితో తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా పంటల బీమా చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు బి. వీర శేఖర్ డిమాండ్ చేశారు

మంగళవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆంధ్ర గ్రామీణ బ్యాంక్ ముందు మరియు స్థానిక వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయం భారం అవుతున్న నేటి పరిస్థితుల్లో రైతుల సహనానికి పరీక్ష పెట్టినట్లు ప్రభుత్వాలు రైతులపై విరివిగా భారాలేస్తూ రైతును కృంగ దీస్తున్నాయని వాటికి ఉదాహరణ భారీగా పంటల బీమా ప్రీమియం చెల్లించాలని కోరడమేనని పేర్కొన్నారు అసలే అప్పుల బాధతో ప్రకృతి సహకరించక పాలకుల విధానాల వలన నష్టపోతున్న రైతుకు ప్రభుత్వాలు పంటల బీమా ప్రీమియం పేరుతో వారిని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారని పేర్కొన్నారు ఎరువులు ,విత్తనాలు, పురుగుమందుల ధరలు పెరగడం ఈ సంవత్సరం వ్యవసాయానికి మరింత భారంగా మారిందని గత సంవత్సరం గిట్టుబాటు ధర లేకపోవడం వర్షాభావ పరిస్థితులు అతివృష్టి పరిస్థితి రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసేయని ఇప్పుడు రైతులే ప్రీమియం చెల్లించాలంటే భారీగా పెంచిన ప్రీమియం ధరలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని వారు పేర్కొన్నారు ప్రభుత్వమే రైతులకు ఉచితంగా ప్రీమియం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండురంగడు మహేంద్ర వివిధ గ్రామాల రైతులు ఆంజనేయులు నరసన్న మాదన్న నాగరాజు రామాంజనేయులు బడేసా రామయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి పట్టని పాలకులు!



**పల్లె కన్నీరు పెడుతోంది. మంచినీటి కోసం కన్నీరు పెడుతోంది. సాగునీటి కోసం రైతన్న కన్నీరు పెడుతున్నాడు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరించామన్న పెద్దమనుషులు గ్రామాలకు వస్తే.. చెరువులు ఎలా ఉన్నయో కనిపిస్తాయి. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం అంతా బోగస్. ఎక్కడా చెరువుల పునరుద్ధరణ జరగలేదు. జరిగితే ఇవాళ చెరువుల్లో నీటి చుక్కకూడా లేకుండా పోదు. వర్షాలు వెనక్కి పోవడంతో గ్రామాల్లో మంచినీటి సమస్యల తరుముకు వస్తోంది. పట్టణాల్లో ఇప్పడిప్పడే మళ్లీ ట్యాంకర్లు తిరుగుతున్నాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వల్ల భూగకభ జలాలు వట్టి పోయాయి. తాత్కాలిక చర్యలతో ప్రభుత్వాలు ఏళ్లుగా కాలయాపన చేస్తూ వచ్చాయి. ఈ క్రమంలో ఏళ్లుగా గ్రామాలు కునారిల్లుతున్నాయి. కనీస వసతులు లేవు.**

గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. అమరావతి పేరుతో ఎపిలో గ్రామాలను పట్టించు కోవడం లేదు. బలవంతంగా రైతుల నుంచి భూములు లాక్కుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పంటలు వేసుకున్న పొలాలను జెసిబిలతో దున్నుతూ రైతులను వీధుల్లో పడేస్తున్నారు. వారికి గౌరవప్రదమైన పరిహారం కూడా చెల్లించడం లేదు. చంద్రబాబు నిరంకుశ విధానాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. తెలంగాణో ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుద్ధరణ వంటి వాటికి ఇస్తున్న ప్రాధాన్యం గ్రామాలకు దక్కడం లేదు. దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది. మొక్కలు నాటడం లేదు. కోతులను తరమడం లేదు. భూగర్భ జలాలను పెంచే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేని వేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి.

సర్పంచ్‌లను అందుకు బాధ్యులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యవసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రోడ్డురవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... తప్పు లేదు. అందుకు తగ్గట్లుగా గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలిగితేనే ఇది సాధ్యం అవుతుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయ రంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి.

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని స్థానిక వనరులను ఉపయోగించుకుంటే అభివృద్ధికి దోహదపడగలదు. చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఓవైపు రాష్ట్రమంతటా ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అప్పుడప్పుడు మబ్బులే తప్ప వానలు పడటం లేదు. ఒక్కోరోజు వాతావరణం ఎండాకాలాన్ని తలపి స్తున్నది. పంటలు సాగు చేసేందుకు రైతులు వెనుకాడుతున్న పరిస్థితి కనపడుతోంది. గతేడాది కంటే ప్రస్తుతం రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గనుంది. దేశంలో పంటల సాగుపై ఎల్ నినో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఎల్ నినో తీవ్ర రూపం దాల్చడంతో వానలు కరువయ్యాయి. మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ఇప్పటివరకు రాష్ట్రంలో 21శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలుపడలేదు. జూలై సగం నెల గడు-స్తున్నా వానలు ముఖం చాటేసాయి. ఈ నెలలోనూ వర్షాలు కురువకపోవచ్చనే అంచనాలను వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. ప్రస్తుత పరిస్థితుల్లో పంటలు వేసేందుకు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ఒకవేళ ముందుగానే పంటలు వేస్తే తర్వాత వర్షాలు కురువకపోతే పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉంటుందని రైతులు భయపడుతున్నారు. దీంతో పంటలు సాగు చేసేందుకు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఇదంతా కూడా గ్రామాల్లో వాననీటిని ఒడిసి పట్టకపోవడం వల్ల జరిగిన నష్టంగా గుర్తించాలి. ఇప్పటికైనా గ్రామాల్లో తాగు, సాగునీటి ప్రాజెక్టును పునరుద్దరించడం ద్వారా అభివృద్ధికి అడుగులు వేయాలి.

# ఐక్యరాజ్యసమితి ఛార్టర్ ఉల్లంఘనలు

**ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచుతున్న అమెరికా**

**తాజా దాడులపై మండిపడ్డ ఇరాన్**



**టెహ్రాన్, జూలై 13 :** పశ్చిమాసియాలో యుద్ధం ఆగినట్టే కనిపించినా.. ఇటీవల మళ్లీ ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే హర్మూజ్‌లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఐఆర్‌జీసీ దాడులు చేయడం తాజా ఉద్రిక్తతలకు మరింత ఆజ్యంపోసింది. అమెరికా జరిపిన తాజా సైనిక దాడులపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ దాడులను ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను స్పష్టంగా ఉల్లంఘించడమేనని అభివర్ణించిన ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ, వాషింగ్టన్ చర్యలు ప్రాంతీయ స్థిరత్వాన్ని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని దెబ్బతీస్తు న్నాయని ఆరోపించింది. ఇది ముమ్మాటికీ ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచడమేనని ఆరోపించింది. ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, అమెరికాకు సహకరించే దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా తమపై దాడులు చేయడానికి ఏ దేశమైనా తన భూభాగాన్ని లేదా సదుపాయాలను ఉపయోగించుకోవడానికి అనుమతిస్తే, ఆ దేశాలను కూడా తాము శత్రువులుగానే పరిగణిస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. 'ఇరాన్‌పై సైనిక దాడులు చేయడానికి ఏ దేశ భూభాగం లేదా సదుపాయాలు ఉపయోగించినా, దానిని దురాక్రమణకు మూలంగా పరిగణిస్తాం. ఇరాన్ సాయుధ దళాల రక్షణాత్మక చర్యల్లో భాగంగా వాటిని చట్టబద్ధమైన లక్ష్యాలుగా చూస్తాం'. అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఇటీవల మస్కట్‌లో జరిగిన చర్చల ఫలితాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఇరాన్ పూర్తిగా తోసిపుచ్చింది. వాటిని 'పచ్చి అబద్ధం' గా తేల్చింది. మస్కట్ చర్చలు కేవలం హోర్ముజ్ జలసంధి నిర్వహణ, అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపైనే జరిగాయని, అమెరికా అధ్యక్షుడు చిత్రీకరిస్తున్నట్లుగా కాదని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా జరిపిన సైనిక చర్యలపై ఐక్యరాజ్యసమితి సెక్రటేరియట్ స్పందించిన తీరు సరిగ్గా లేదని ఇరాన్ విమర్శించింది. అంతర్జాతీయ చట్టాలను, ఐరాస చార్టర్‌ను ఉల్లంఘించిన అమెరికాను జవాబుదారీగా చేయాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలిని ఇరాన్ కోరింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే వాణిజ్య నౌకలు, పౌరులపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం ఇరాన్‌పై సరికొత్త సైనిక దాడులను ప్రారంభించింది. అంతకుముందు శనివారం కూడా అమెరికా దళాలు ల్యాండ్, సీ-బేస్డ్ ÷టైర్ ఎయిర్‌క్రాఫ్ట్, డ్రోన్లు, నౌకాదళ నౌకల ద్వారా దాదాపు 140 ఇరాన్ సైనిక లక్ష్యాలపై కచ్చితమైన దాడులు చేశాయి. ఇందులో ఇరాన్ క్షిపణి, డ్రోన్ సైట్లు, నౌకాదళ సామర్థ్యాలు, మందుగుండు సామగ్రి నిల్వ కేంద్రాలు, తీర నిఘా ప్రాంతాలు ఉన్నాయి. అమెరికా దాడుల అనంతరం దక్షిణ ఇరాన్ నగరాలైన జాస్క్, బందర్ అబ్బాస్, సిరిక్‌లలో మూడు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ ప్రెస్ టీవీ ధృవీకరించింది. మరోవైపు, ఇరాన్-అమెరికా మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణలపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతలు ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని ఆయన హెచ్చరించారు.

# ప్రతీకార దాడులకు ఇరాన్ ఎత్తుగడ

**ట్రంప్, నెతన్యాహులను మట్టుబెట్టే ప్లాన్**

**తాజాగా స్థానిక మీడియాలో రివెంజ్ లిస్ట్**



**టెహ్రాన్, జూలై 13 :** ఇరాన్‌పై అమెరికా తాజా దాడులతో మ-రోమారు పశ్చిమాసిలో శాంతి కరువయ్యింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని స్థానిక మీడియా.. 13 మంది విదేశీ నేతల పేర్లతో ఉన్న రివేంజ్ లిస్ట్‌ను ప్రచురించడం గమనార్హం. ఆ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సహా పలువురు ఐరోపా నేతల పేర్లు ఉన్నాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో నాటి సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతీకార జాబితా బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో లక్ష్యాలపై తాము దాడి చేశామని, వాటిలో క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి డంప్‌లు, కమ్యూనికేషన్ సాధనాలు, చిన్న బోట్లు వంటివి ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అనంతరం గల్ఫ్‌లోని పలు దేశాల్లో సైరన్లు వినిపించాయి. బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఒమన్‌లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తాజాగా ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అగ్రరాజ్యం చేస్తోన్న దాడులతో పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఇంతకాలంగా జరిగిన దౌత్యచర్చలు నిరుపయోగంగా మారాయని టెహ్రాన్ దుయ్యబట్టింది. అమెరికా వల్లే హర్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి అంతరాయం ఏర్పడిందని ఆరోపించింది.

# ఆహార కల్తీపై మహారాష్ట్రలో ఉక్కుపాదం

- **ఎఫ్‌డీఏ తనిఖీల భయంతో వణికిన పాలవ్యాపారులు**
- **వందల లీటర్ల పాలు మురుగు కాలువల్లో పారబోసిన వైనం**



**ముంబై, జూలై 13 :** మహారాష్ట్రలోని సతారా జిల్లా మాన్ తాలూకాలో ఎఫ్‌డీఏ అధికారులు తనిఖీలు నిర్వహించనున్నారనే ప్రచారం కలకలం రేపింది. దీంతో భయాందోళనకు గురైన కొందరు పాల డెయిరీ నిర్వాహకులు వందల లీటర్ల పాలను రోడ్లపై, మురుగు కాలువల్లో పారబోశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తుకారాం ముండే.. ఆహార కల్తీ, నాణ్యత లోపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. మాన్ తాలూకాలోని గ్రామాల్లో యథావిధిగా పాల సేకరణ కొనసాగుతోంది. అయితే, మధ్యాహ్నం సమయంలో ఎఫ్‌డీఏ అధికారులు పాల డెయిరీలు, పాల సేకరణ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారనే ప్రచారం వేగంగా వ్యాపించింది. పాల నమూనాలను పరీక్షించి లోపాలు తేలితే కఠిన చర్యలు తీసుకుంటారనే భయంతో కొందరు పాల డెయిరీ నిర్వాహకులు ఆందోళనకు గురయ్యారు. నేపథ్యంలోనే పాల సేకరణ వాహనంలో ఉన్న వందల లీటర్ల పాలను రోడ్డు పక్కన, సమీపం లోని మురుగు కాలువలో పారబోశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రోడ్లపై పాల ప్రవాహం కనిపించిన దృశ్యాలు చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఘటనతో పాల నాణ్యతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాలను ఎందుకు పారబోశారు. పాలలో ఏవైనా నాణ్యత సమస్యలు ఉన్నాయా. పాల సేకరణ కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలను వెల్లడించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఎఫ్‌డీఏ నిఘా మరింత కఠినతరం చేసిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం పాల భద్రత, నాణ్యతపై ప్రజల్లో ఆందోళనలను మరింత పెంచింది.

# తమిళనాడులో ఘోర ప్రమాదం

**ఎదురెదురుగా రెండు బస్సులు ఢీకొని ఐదుగురు దుర్మరణం**



**చెన్నై, జూలై 13 :** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బస్సులు ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారు జామున మదురై జిల్లాలోని కొట్టంపట్టి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేటు బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్‌ను దాటింది. అదే సమయంలో తిరుచిరాపల్లి వైపు వెళ్తున్న ప్రభుత్వ బస్సు ఎదురుగా రావడంతో దానిని ఢీకొట్టి పక్కనే ఉన్న ప్రయాణికుల షెడ్డులోకి దూసుకెళ్లింది. ప్రైవేటు బస్సు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ప్రభుత్వ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులతో సహా.. బస్టాప్‌లో నిద్రిస్తున్న మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మరో 40 మంది గాయపడగా.. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు బస్సు చెన్నై నుంచి మార్తాండం వెళ్తుండగా.. డ్రైవర్ నియంత్రణ కోల్పోవ డంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

## భారత్‌లో పెరుగుతున్న విదేశీ విద్యార్థులు

**మనదేశంలో నేపాల్ విద్యార్థులే అత్యధికం**

**న్యూఢిల్లీ, జూలై 13 :** ఇండియాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో నేపాల్ దేశానికి చెందిన వారే అత్యధికంగా ఉన్నారని కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో ఎక్కువ మంది విదేశీ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చిన రాష్ట్రంగా కర్ణాటక ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ సర్వే పేర్కొంది. కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం.. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో దేశంలోని వివిధ కళాశాలలు 173 దేశాలకు చెందిన విద్యార్థులకు చోటు కల్పించాయి. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, కళాశాలల్లో 58,134 మంది విద్యార్థులు ఎన్‌రోల్ చేసుకున్నారు. భారతదేశానికి చదువుకోవడానికి వచ్చే విదేశీ విద్యార్థులలో నేపాల్‌కు చెందిన వారు 24.1 శాతం మంది ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో యూఏఈ నుంచి 7 శాతం.. అమెరికా నుంచి 5.9 శాతం.. బంగ్లాదేశ్ నుంచి 5.9 శాతం మంది విద్యార్థులు ఉన్నారు. అత్యధిక విదేశీ విద్యార్థులు చదువుకోవడానికి ఎంచుకున్న రాష్ట్రంగా కర్ణాటక మొదటి స్థానంలో నిలిచింది. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో 7,914 మంది విదేశీ విద్యార్థులు కర్ణాటకలో చదువుకున్నారు. రెండో స్థానంలో పంజాబ్.. మూడో స్థానంలో మహారాష్ట్ర నిలిచాయి. అంతర్జాతీయ విద్యార్థులలో 73.6 శాతం మంది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరారు.

## ఆరు హత్యల కేసులో దర్యాప్తు ముమ్మరం

- **ప్రేమించి పెళ్లి చేసుకున్న సరితను మట్టుబెట్టడంపై ఆరా**
- **తాగుబోతుగా మారడంతో విడాకులు కోరడంతోనే పగతో హత్య**



**రంగారెడ్డి, జూలై 13 :** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో చోటుచేసుకున్న ఆరు హత్యల కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. పోలీసుల దర్యాప్తులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విడాకులు ఇవ్వమని అడిగిందన్న కారణంతోనే నిందితుడు రాజ్‌కుమార్ తన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేశాడని సమాచారం. తన విచ్చలవిడి జీవితానికి అడ్డువస్తుందనే కారణంతో ఆమెను అడ్డు తొలగించుకునేందుకు ముందు నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజ్‌కుమార్, సరిత కుటుంబసభ్యులు తెలిపిన మేరకు.. రాజ్‌కుమార్ ఇంటర్మీడియట్ చదివే సమయంలో సరిత దగ్గరకు ట్యూషన్ చెప్పించుకోవడానికి వెళ్లాడు. ప్రేమ పేరుతో ఆమెను వేధించటం మొదలెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న సరిత తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూడ్డం మొదలెట్టారు. సరితను పెళ్లి చేసుకోవాలన్న ఉద్దేశంతో రాజ్‌కుమార్ వచ్చిన సంబంధాలను చెడగొట్టాడు. వయ-సులో తనకన్నా ఆరేళ్లు పెద్దదైన సరితను 2018లో పెళ్లి చేసుకున్నాడు. డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్న రాజ్‌కుమార్.. బెట్టింగులు, జూదం వంటి వ్యసనాలకు బానిస అయ్యాడు. రెండు కోట్ల రూపాయలు అప్పులు చేశాడు. అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. చనిపోతానని బెదిరించటంతో అతడి తల్లిదండ్రులు కొంత పొలం అమ్మేసి అప్పులు తీర్చారు. ఆ తర్వాత తల్లిదండ్రులను నమ్మించి మొత్తం పొలం అమ్మేలా చేశాడు. జల్సాలకు, మద్యానికి బానిసైన రాజ్ కుమార్.. తరచూ మద్యం సేవించి సరితను వేధించేవాడు. రాజ్‌కుమార్ వేధింపులు తాళలేకపోయిన సరిత విడాకులు అడిగింది. దీంతో ఆమెపై పగ పెంచుకున్నాడు. శుక్రవారం రాత్రి సరితను, ఇద్దరు పిల్లలను హత్య చేశాడు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, కాంగ్రెస్

**గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు**
**అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది**
**సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 13 :** సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయ-ంమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం ప్రక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ను కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్-8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయాలు, సింగరేణిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడమే సంస్థ పరిస్థితి దిగజారడానికి దారితీసిందని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. సింగరేణి నుంచి తీసుకున్న బొగ్గు, విద్యుత్ బకాయిలను చెల్లించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.24 వేల కోట్ల అప్పు మిగిల్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 49 శాతం వాటా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి అభివృద్ధి కోసం కేంద్రాన్ని సమర్థవంతంగా సంప్రదించలేదని, ఈ రెండు పార్టీలు సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు.



# కాళేశ్వరం జలాలు విడుదల చేయాల్సిందే

**ముప్కరల్ పంపింగ్ కేంద్రం వద్ద వేముల రక్తదానం**

**నిజామాబాద్, జూలై 13 :** తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, కాళేశ్వరం జలాల విడుదలపై ముప్కల్ కాళేశ్వరం రివర్స్ పంపింగ్ కేంద్రం వద్ద బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం రక్తదానం చేశారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు రక్తదానం చేసికాళేశ్వరం జలాలు రైతులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు పడక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వర్షం కోసం ఎదురు చూస్తుంటే పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. మరోవైపు కాళేశ్వరం వద్ద లక్ష క్యూసెక్కుల నీరు, రోజుకు దాదాపు పది టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా పోతున్నాయని పేర్కొన్నారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి రైతులకు కాళేశ్వరం నీళ్లు ఇవ్వాలని కేటీఆర్, హరీష్ రావు కోరితే వారి రక్తాన్ని కోసి పంటలకు చల్లితే పంటలు పండుతాయని ముఖ్యమంత్రి మాట్లాడిన భాష రాక్షస భాషని విమర్శించారు. రక్తాన్ని చల్లుతానని రేవంత్ అన్నందుకే తాము రక్తం ఇవ్వడానికి సిద్ధమయ్యామని వెల్లడించారు. అందుకే ముప్కల్ రివర్స్ పంపింగ్ సాక్షిగా రైతుల తరఫున రక్తదానం చేశామని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని రైతులంతా కాళేశ్వరం జలాల కోసం రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించి, ఎస్సారెస్పీ పునర్జీవనం ద్వారా రైతులకు సాగునీరు అందేలా సిద్ధం చేశారని పేర్కొన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ బటన్ నొక్కితే కాళేశ్వరం జలాలు ఎస్సారెస్పీలోకి చేరతాయని, తమ రక్తంతో పాటు రైతుల రక్తాన్నైనా తీసుకుని రైతులకు వెంటనే కాళేశ్వరం జలాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కరువు పరిస్థితులపై ప్రశ్నించినా బూతులేనా

- సైకో తీరుగా సిఎం రేవంత్ వ్యవహారం
- రేవంత్ భాషపై డిజిపి కేసు నమోదు చేయాలి
- కెసిఆర్ పథకాలను పక్కన పెట్టింది నిజం కాదా
- నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ రావు



**సంగారెడ్డి, జూలై 13 :** కరువు పరిస్థితులపై విలేకర్లు ప్రశ్నిస్తే మీ పీకలు కోసి రక్తం చల్లితే వానలు పడతాయని మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సైకో రాజ్ కుమార్‌కు ఏమైనా తేడా ఉందా..? ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటేనా ఇదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. కోస్తాం, రక్తం చల్లుతాం అని హింసను ప్రేరేపించేలా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి మీద డీజీపీ ఎందుకు కేసు నమోదు చేయడం లేదన్నారు.. పోలీసులు కండ్లు మూసుకున్నారా? చట్టం సామాన్యుడికైనా, ముఖ్యమంత్రికైనా ఒక్కటే. రేవంత్ రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. ఒక పక్క కరువు వస్తుంటే.. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వండయ్యా అని అడిగితే మీ పీకలు నొక్కుతా అంటున్నాడు. రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ లేకుండానే నీళ్లు లిఫ్ట్ చేయొచ్చని సలహా ఇస్తే వాళ్లను జైల్లో పెడతా అంటున్నాడు. ఇదా ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పని. రిపేర్లు చేస్తామని సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేయించారు. తీరా వానాకాలం వచ్చినా 30 పైసల పని కూడా జరగలేదు. ఉన్న నీళ్లు వృథాగా పోయాయి, ఇప్పుడు తాగడానికి కూడా నీళ్లు లేకుండా చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రతి గింజా కొంటాం, అన్నింటికీ బోనస్ ఇస్తాం అని ప్రగల్భాలు పలికారు. ఇప్పుడేమో కేంద్రం ఏది కొనుమంటే అదే కొంటాం, ఎంత కొనుమంటే అంతే కొంటాం అంటూ చేతులెత్తేశారని హరీశ్ రావు పేర్కొన్నారు. 20? ప్రభుత్వం కొంటే, మిగతా 80? రైతులు అడ్డికి పావుశేరు చొప్పున బయట అమ్ముకుని నష్టపోవాలా.. ఢిల్లీ చెప్పినట్లే వినడానికి ఆ ముఖ్యమంత్రి కుర్చీ ఎందుకు..? కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అది 8 గంటలకు పడిపోయింది. రుణమాఫీ పేరుతో దేవుళ్ల మీద ఒట్లు వేసి, తీరా గెలిచాక దేవుళ్లకే శఠగోపం పెట్టారు. కౌలు రైతులకు ఇస్తామన్న రైతుబంధు ఎగ్గొట్టారు. 30 నెలల్లో రైతులకు 19 వేల కోట్ల రూపాయల రైతుబంధు ఎగవేశారు. ఎల్ఐసీకి ప్రీమియం కట్టకుండా రైతుల బీమా ఆపేశారు. డబ్బులు లేవని చెప్పే రేవంత్ రెడ్డి.. తన మనవడి కోసం ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టి వందల కోట్లు వృథా చేశాడు. ఇంట్లో పూరీలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు కానీ.. డబ్బులు లేవంటూనే మూసీ సుందరీకరణకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నాడు. అందాల పోటీలకు వందల కోట్లు ఎక్కడివని హరీశ్ రావు ప్రశ్నించారు. బడులు తెరిచి నెల రోజులవుతున్నా పిల్లలకు పుస్తకాలు, యూనిఫామ్స్ రాలేదు. సీఎం కమీషన్ల కక్కుర్తికి ప్రభుత్వ, గురుకుల పాఠశాలల పిల్లలు అవస్థలు పడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు . 20 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ పిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ పెట్టి వారి బతుకులను ఆగం చేస్తున్నాడని హరీశ్ రావు ÷ర్ అయ్యారు. ఏ స్కీం ఆగలేదు అంటున్న రేవంత్ రెడ్డి.. గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, కేసీఆర్ కిట్, రైతుబీమా అన్నీ బంద్ పెట్టాడు. కేసీఆర్ మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తే.. నేడు నారాయణఖేడ్ లో మూడు రోజులకు ఒక్కసారి నల్లా వస్తోంది. నారాయణఖేడ్, ఆందోల్ ప్రజల సాగునీటి కోసం కేసీఆర్ గారు 'సంగమేశ్వర ? బసవేశ్వర' ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తే, రేవంత్ రెడ్డి ఆ పనులను బంద్ పెట్టించాడు. మూసీ ముద్దు ? బసవేశ్వర వద్దా రేవంత్ రెడ్డి. ఈ జిల్లా మంత్రి ఏం చేస్తున్నట్టు..? ఇక్కడి ఎమ్మెల్యే ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. బసవేశ్వరుని స్ఫూర్తితో త్వరలోనే భారీ పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నామన్నారు హరీశ్ రావు. నారాయణఖేడ్ లోని బసవేశ్వర విగ్రహం నుండి సంగమేశ్వర ప్రాజెక్టు వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. 117 సీట్లు గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్ రెడ్డి మాటలు నమ్మితే శంకరగిరి మాన్యాలు పట్టినట్టే.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 9 సీట్లు కూడా గెలవదు. ఈ సారి మెదక్ జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే స్థానాలు బీఆర్ఎస్‌వేనని స్పష్టం చేశారు.



# సిఎం రేవంత్ దిగజారుడు భాష

**బూతు పురాణాలు సరికాదు**
**ఎంపి ఈటెల రాజేందర్ హితవు**

**హైదరాబాద్, జూలై 13 :** రాష్ట్ర చరిత్రలో అత్యంత దిగజారుడు భాష మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఒక్కడేనని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గత కొద్ది రోజులుగా ప్రతిపక్షాలను అందునా బీఆర్ఎస్ లక్ష్యంగా బూతు పురాణం అందుకుంటున్న సీఎం తీరుపై ఆయన స్పందించారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద నీళ్లు 94 మీటర్లు లేకున్నా కేవలం రూ.2 కోట్లతో కాఫర్ డ్యామ్ నిర్మించి నీళ్లు లిఫ్ట్ చేయొచ్చు. అది వదిలేసి సలహాలు ఇస్తున్న ఇంజినీర్లను తిట్టడం, బీఆర్ఎస్ నాయకుల రక్తం చిందిస్తా అనడం మూర్ఖత్వమన్నారు. రేవంత్ రెడ్డి నాకు ఎన్‌డీఎస్ఏ చెప్తేనే ప్రాజెక్టుల్లో నీళ్లు నింపుతా అని అజ్ఞానంతో మాట్లాడుతున్నాడు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పిల్లర్లు ఎక్కడా కుంగిపోలేదని, ఎన్‌డీఎస్ఏ రిపోర్ట్ ప్రకారం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు గ్రౌటింగ్ కూడా చేశారన్నారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీళ్ళు నింపుతామని రేవంత్ రెడ్డి ఎన్‌డీఎస్ఏ దగ్గరికి వెళ్ళి అడిగాడా? అని నిలదీశారు. ఇప్పటికైనా భేషజాలకు పోకుండా కాళేశ్వరం జలాలతో ప్రాజెక్టులను నింపి రైతులను ఆదుకోవాలని హితవు పలికారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు శుభవార్త

**ఇమ్మిగ్రేషన్ పరిధిలోకి ఎయిర్‌పోర్టు**

**న్యూఢిల్లీ, జూలై 13 :** ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్-2025' పరిధిలోకి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుని తీసుకొచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అధికారిక గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో భోగాపురం నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాల రాకపోకలకు చట్టపరమైన మార్గం సుగమమైంది. కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల ప్రకారం కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ గుర్తింపుతో విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల ప్రవేశ, నిష్క్రమణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను అధికారికంగా నిర్వహించే అవకాశం కలిగింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత విదేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభం కానున్నాయి. అలాగే పర్యాటకం, ఐటీ, పారిశ్రామిక రంగాలతో పాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లోనూ ఈ నిర్ణయం కీలక పాత్ర పోషించనుందని అధికారులు భావిస్తున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ప్రధాన కేంద్రంగా మారనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ఆ ప్రాంత అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది. విమానాశ్రయం ప్రారంభమైన తర్వాత అంతర్జాతీయ కనెక్టివిటీ పెరగడంతో పాటు వాణిజ్య, ఉపాధి అవకాశాలూ గణనీయంగా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, తాజా ఉత్తర్వులు హోంశాఖ అదనపు కార్యదర్శి నితేశ్ కుమార్ వ్యాస్ పేరిట జారీ అయ్యాయి.



# పవన్ కళ్యాణ్‌కు సిఎం ఫడ్నవీస్ పరామర్శ

**ముంబై, జూలై 13 :** తన భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని ఫడణవీస్ అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై కూడా వివరాలు ఆరా తీశారు. తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆస్పత్రికి వచ్చి పరామర్శించినందుకు దేవేంద్ర ఫడణవీస్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ఇద్దరు నాయకులు కాసేపు ఆత్మీయంగా పలుకరించుకున్నట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో అభిమానులు, జనసేన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఉద్యమకారుల గుర్తింపులో మరో కీలక అంకం

**ముఖాముఖిలో చారిత్రాత్మక డిమాండ్లపై కమిటీ**

**హైదరాబాద్,జూలై13 :** ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఏర్పాటైన ఉన్నత స్థాయి 'తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ' సోమవారం రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మరియు హైదరాబాద్ జిల్లాల క్షేత్రస్థాయి ఉద్యమకారులతో ముఖాముఖి సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. ఉన్నత స్థాయి సమావేశంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మోతె శోభన్ రెడ్డి, ఎస్. రాములు నాయక్ తదితరులు హాజరై, మూడు జిల్లాల నుండి తరలివచ్చిన పోరాటయోధుల సలహాలను మరియు సూచనలను స్వీకరించారు. సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్వరాష్ట్ర సాధనలో ఈ మూడు జిల్లాల ఉద్యమకారులు అత్యంత కీలకమైన పాత్ర పోషించారని కొనియాడారు. రాజధాని నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో జరిగిన చారిత్రాత్మక ఆందోళనలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ విజయవంతం కావడానికి ఇక్కడి క్షేత్రస్థాయి శ్రేణులే వెన్నుముకగా నిలిచారని ప్యానల్ స్పష్టం చేసింది. ముఖాముఖి సంప్రదింపుల్లో జిల్లాల ప్రతినిధులు, ఉద్యమకారులు తమ ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తును రక్షించాలని కోరుతూ కమిటీ ముందు ఈ క్రింది ప్రధాన సంక్షేమ డిమాండ్లను ఉంచారు. వీటిపై కమిటీ సానుకూలంగా స్పందిస్తూ సమగ్ర నివేదికలో చేర్చుతామని హామీ ఇచ్చింది. ఉద్యమకారుల సంక్షేమ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించడం, భవిష్యత్తులో ప్రభుత్వాలు మారినా ఉద్యమకారుల హక్కులకు శాశ్వత రక్షణ ఉండేలా, ఈ కమిషన్‌ను ఒక చట్టబద్ధమైన సంస్థగా మారుస్తూ చట్టం తీసుకురావాలన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. 'ఇవాళ సభలో ఉద్యమకారులు ప్రతిపాదించిన అంశాలను కచ్చితంగా ముఖ్యమంత్రికి నివేదిస్తాం అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా జరుగుతున్న పూర్తి స్థాయి డిజిటల్ రికార్డింగ్ ఆధారంగా, ఒక్క నిజమైన ఉద్యమకారుడికి కూడా అన్యాయం జరగకుండా ఈ హక్కులను సాధించి తీరుతాం' అని గట్టి భరోసా ఇచ్చారు. జూలై 22 వరకు ఈ ముఖాముఖి షెడ్యూల్ నిరంతరాయంగా కొనసాగుతుందని, ఈ ప్రధాన అంశాలతో కూడిన సమగ్రమైన, చారిత్రాత్మక నివేదికను రేవంత్ రెడ్డి కి సమర్పించి త్వరితగతిన జీవో జారీ అయ్యేలా కమిటీ బాధ్యత తీసుకుంటుందని ముగింపు ప్రసంగంలో స్పష్టం చేశారు.


# కిరాతక రాజ్‌కుమార్ అంత్యక్రియలపై సందిగ్ధత

**పలు రకాల డిమాండ్లతో పోలీసుల్లో అయోమయం**
**గ్రామంలోకి తీసుకుని రానివ్వమని ప్రజల హెచ్చరిక**

**రంగారెడ్డి,జూలై13 :** రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బాలిక సహా ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన హంతకుడు రాజ్‌కుమార్ మృతదేహం కొత్తూరు సమీపంలో లభ్యమైంది. నిందితుడు మృతదేహానికి సంబంధించిన పోస్టుమార్టం ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో అంత్యక్రియలపై సందిగ్ధత నెలకొంది. ఈ కేసులో మృతురాలు సరిత తల్లిదండ్రులు కీలక డిమాండ్లు చేస్తున్నారు. తమ గ్రామంలోనే రాజ్‌కుమార్ అంత్యక్రియలు నిర్వహించాలని, అలాగే తమ కుమార్తె సరిత, ఇద్దరు మనవళ్ల సమాధుల కాళ్ల వైపు రాజ్‌కుమార్‌ను సమాధి చేయాలని కోరుతున్నారు. అయితే ఈ ప్రతిపాదనను రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదు. మరోవైపు రాజ్‌కుమార్ స్వగ్రామమైన షాబాద్‌లో కూడా అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామస్థులు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో నిందితుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించకుండా పోలీసులు నేరుగా చేవెళ్ల శ్మశానవాటికలోనే దహనం చేయాలని నిందితుడి తల్లిదండ్రులు, సోదరుడు కోరుతున్నట్లు సమాచారం. నిందితుడు రాజ్‌కుమార్ భార్య సరిత తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తన కుమార్తె, ఇద్దరు మనవళ్లను రాజ్‌కుమార్ దారుణంగా హత్య చేశాడని తెలిపారు. పోలీసులు జేసీబీతో గుంతలు తీసి వారిని ఖననం చేశారని చెప్పారు. అదేవిధంగా రాజ్‌కుమార్‌ను కూడా తమ కుమార్తె, మనవళ్ల సమాధుల కాళ్ల వైపు ఖననం చేయాలని కోరారు. వేరే ప్రాంతంలో అంత్యక్రియలు నిర్వహించవద్దని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు న్యాయపరమైన, శాంతిభద్రతల అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పోస్టుమార్టం నివేదిక అనంతరం అంత్యక్రియలపై తుది నిర్ణయం వెలువడనుంది.

# స్వలాభం కోసం కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

- ఎన్టీఆర్ ప్రాపకం కోసమే కొడుక్కు తారకరామారావు పేరు
- భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపాటు



**హైదరాబాద్,జూలై13 :** కెసిఆర్ రాజకీయ జీవితమంతా పాప పంకిలమేనని, అవసరానికి తగ్గట్లుగా ఊసరవెల్లి తీరులో నడిచిన ఘనుడని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టికెట్ కోసం కొడుకు పేరు మార్చిన ఘనత కేసీఆర్ ది అంటూ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌ను కాకా పట్టేందుకు కొడుకు పేరును తారకా రామారావు అని పెట్టుకున్నాడని అన్నారు. మంత్రి పదవి రాలేదనే కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. చంద్రబాబు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారని అన్నారుపార్టీ పెట్టి ఎలక్షన్లు, కలెక్షన్లు చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రక్తదాహం, ధనదాహం, అధికార దాహం ఉందని విమర్శించారు. అందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పరిమితం చేశారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ తెలిపారు. తెచ్చింది కాంగ్రెస్ నేతలన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి బలిదానాలకు బీఆర్ఎస్ కారణమైందని అంటూ ఆరోపించారు. పిట్ట కథలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. కమీషన్లు దండుకోవడం తప్ప ఎకరానికి కూడా కేసీఆర్ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. 'పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది' అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సెటైర్ విసిరారు. 2009లో కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలోకి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే అని.. ఈటల రాజేందర్‌ను ఎంపీగా గెలిపించింది బీఆర్ఎస్ అంటూ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. అందుకే బిజెపి ఎంపి ఇప్పుడు మళ్లీ బిఆర్ఎస్ గొంతుతో మాట్లాడుతున్నారని అన్నారు. కాళేశ్వరం పేరుతో నిధులు దండుకున్న వీరు మళ్లీ దానిగురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.




## టీజీ20 లీగ్ తొలి ఛాంపియన్స్‌గా హైదరాబాద్

# ఈ ఛాంపియన్స్

తెలంగాణ యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన తొలి టీజీ20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జట్టు చరిత్ర సృష్టించింది. ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఈ ఫ్రాంచైజీ ఫైనల్లో ఖమ్మం ఏసెస్‌పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించి తొలి సీజన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమిష్టి ప్రదర్శనతో హైదరాబాద్ జట్టు ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం చెలాయించింది.

**హైదరాబాద్, జూలై 13:**
టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న హైదరాబాద్ కెప్టెన్ అభిరథ్ రెడ్డి నిర్ణయాన్ని బౌలర్లు సమర్థించారు. యశ్వీర్ గౌడ్ మూడు వికెట్లు పడగొట్టి ఖమ్మం బ్యాటింగ్‌ను దెబ్బతీయగా, దేవ్ మెహతా రెండు, అజయ్‌దేవ్ గౌడ్ రెండు వికెట్లు తీసి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టారు. ఒక దశలో 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన ఖమ్మం జట్టును మికిల్ జైస్వాల్ 65 పరుగులతో ఆదుకున్నాడు. హిమతేజతో కలిసి 94 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినా, చివరి ఓవర్లలో హైదరాబాద్ బౌలర్లు మళ్లీ పుంజుకోవడంతో ఖమ్మం ఏసెస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరుగులు మాత్రమే చేసింది.

158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ జట్టుకు షణ్ముఖ అశ్విన్ 36, కెప్టెన్ అభిరథ్ రెడ్డి 48 పరుగులతో మంచి పునాది వేశారు. అనంతరం వైష్ణవ్ రెడ్డి 41 పరుగులతో అజేయంగా నిలిచి వేగంగా పరుగులు రాబట్టాడు. ప్రణవ్ వర్మ 19 పరుగులతో అండగా నిలవడంతో హైదరాబాద్ జట్టు 17.3 ఓవర్లలోనే నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని ఖాయం చేసింది.

టోర్నీ విజేత హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జట్టుకు రూ.1 కోటి నగదు బహుమతి అందగా, రన్నరప్ ఖమ్మం ఏసెస్‌కు రూ.50 లక్షలు లభించాయి. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా విజేతలకు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డీజీపీ సి.వి. ఆనంద్, లీగ్ బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండ, రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, మార్గదర్శి ఎండీ సీహెచ్ శైలజాకిరణ్ తదితరులు పాల్గొన్నారు. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన అభిరథ్ రెడ్డి ఆరెంజ్ క్యాప్‌ను, అత్యధిక వికెట్లు పడగొట్టిన అజయ్‌దేవ్ గౌడ్ పర్పుల్ క్యాప్‌ను సొంతం చేసుకున్నారు.

# వార్ నిర్ణయంతో స్విస్‌కు షాక్..

ప్రపంచకప్ ఫుట్‌బాల్‌లో సంచలనాత్మక పరిణామం చోటుచేసుకుంది. అర్జెంటీనా--స్విట్జర్లాండ్ మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వీడియో అసిస్టెంట్ రెఫరీ (వార్) నిర్ణయం తీవ్ర వివాదానికి దారితీసింది. స్విట్జర్లాండ్ స్టార్ ఫార్వర్డ్ బ్రీల్ ఎంబోలో రెండో ఎల్లో కార్డు కారణంగా రెడ్ కార్డు పొంది మైదానం వీడాల్సి రావడంతో స్విస్ జట్టు గెలుపు అవకాశాలు దెబ్బతిన్నాయి.

### సెమీస్‌లోకి అర్జెంటీనా

**కాన్సాస్ సిటీ, జూలై 13:**
అదనపు సమయంలో రెండు గోల్స్ సాధించిన అర్జెంటీనా 3-1 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. మ్యాచ్ 72వ నిమిషంలో బ్రీల్ ఎంబోలో బంతితో ముందుకు దూసుకెళ్తుండగా అర్జెంటీనా ఆటగాడు లియాండ్రో పరేడెస్ అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఎంబోలో కిందపడటంతో తొలుత పరేడెస్‌కు ఎల్లో కార్డు చూపించిన రెఫరీ, అనంతరం వార్ సాయంతో నిర్ణయాన్ని పునఃసమీక్షించారు. రీప్లేలో ఎంబోలో ఉద్దేశపూర్వకంగానే ఫౌల్ జరిగినట్లు నటించినట్లు తేలడంతో పరేడెస్‌కు ఇచ్చిన ఎల్లో కార్డును రద్దు చేసి, ఎంబోలోకు ఎల్లో కార్డు విధించారు. అది అతనికి రెండో ఎల్లో కార్డు కావడంతో రెడ్ కార్డుగా మారి మైదానం వీడాల్సి వచ్చింది. ప్రపంచకప్ చరిత్రలో ఫౌల్ కోసం నటించిన కారణంగా రెండో ఎల్లో కార్డుతో ఆటగాడు నిష్క్రమించడం రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ చోటుచేసుకోవడం విశేషం. మ్యాచ్ 67వ నిమిషంలో డాన్ న్డోయే గోల్‌తో స్విట్జర్లాండ్ స్కోరును 1-1తో సమం చేసింది. అయితే ఎంబోలో నిష్క్రమించిన తర్వాత పది మంది ఆటగాళ్లతోనే మ్యాచ్ కొనసాగించాల్సి రావడంతో స్విస్ జట్టు రక్షణాత్మక ఆటకు పరిమితమైంది. నిర్ణీత సమయంలో స్కోరు సమంగా ఉండటంతో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్లింది. అదనపు సమయంలో అర్జెంటీనా తరఫున జూలియన్ అల్వారెజ్ 112వ నిమిషంలో, లౌటారో మార్టినెజ్ 120వ నిమిషంలో గోల్స్ సాధించి జట్టుకు 3-1 విజయాన్ని అందించారు. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా సెమీఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది.






# చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్‌బై చెప్పిన ఫ్లెమింగ్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్‌కు కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దాదాపు 18 ఏళ్లుగా జట్టుతో అనుబంధం కొనసాగించిన ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కోచింగ్ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు సమాచారం. దీంతో కొత్త ప్రధాన కోచ్ నియామకంపై చెన్నై యాజమాన్యం దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

### కొత్త కోచ్‌గా హేమంగ్ బదానీ?

**న్యూఢిల్లీ, జూలై 13:**
ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో ఉన్న చెన్నై ఫ్రాంచైజీ ప్రతినిధులు కోచింగ్ విభాగంలో మార్పులపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్, ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా ఉన్న హేమంగ్ బదానీ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆయనతో ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిగినట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయంపై సీఎస్‌కే క్రికెట్ లిమిటెడ్ డైరెక్టర్ రూపా గురునాథ్ స్పందిస్తూ, కోచింగ్ బృందంలో మార్పులపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే తుది నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. స్టీఫెన్ ఫ్లెమింగ్ రెండు దశాబ్దాల పాటు జట్టుకు విశేష సేవలందించి చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషించారని ఆమె కొనియాడారు. స్టీఫెన్ ఫ్లెమింగ్ 2008లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆటగాడిగా చేరి, 2009 నుంచి ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2016, 2017లో చెన్నై జట్టుపై నిషేధం అమల్లో ఉన్న సమయంలో రైజింగ్ పుణే సూపర్‌జెయింట్స్‌కు కోచ్‌గా వ్యవహరించి ఆ జట్టును ఫైనల్‌కు చేర్చారు. ఆయన కోచ్‌గా ఉన్న కాలంలో చెన్నై సూపర్ కింగ్స్ 11 సార్లు ఫైనల్‌కు చేరగా, అందులో 10 సార్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్, ఒకసారి ఛాంపియన్స్ లీగ్ ఫైనల్ ఉంది.



## సీఎస్‌కేకు స్టీఫెన్ ఫ్లెమింగ్ గుడ్‌బై

### 18 ఏళ్ల విజయవంతమైన ప్రయాణానికి ముగింపు


**చెన్నై, జూలై 13:**
ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన కోచ్‌లలో ఒకరిగా గుర్తింపు పొందిన స్టీఫెన్ ఫ్లెమింగ్ చెన్నై సూపర్ కింగ్స్‌కు వీడ్కోలు పలికాడు. దాదాపు 18 ఏళ్ల పాటు సీఎస్‌కే కోచ్‌గా సేవలందించిన ఫ్లెమింగ్, పరస్పర అంగీకారంతో జట్టు నుంచి తప్పుకుంటున్నట్లు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కోచ్--ఫ్రాంచైజీ భాగస్వామ్యాల్లో ఒకదానికి తెరపడింది. 2008లో ఆటగాడిగా చెన్నై జట్టుతో అనుబంధం ప్రారంభించిన ఫ్లెమింగ్, 2009 నుంచి ప్రధాన కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని మార్గదర్శకత్వంలో సీఎస్‌కే ఐపీఎల్‌లో ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, మొత్తం 10 సార్లు ఫైనల్‌కు చేరుకుంది. అలాగే ఒకసారి ఛాంపియన్స్ లీగ్ ట్వంటీ-20 ఫైనల్‌కు కూడా జట్టును చేర్చాడు. క్రమశిక్షణ, స్థిరత్వం, వ్యూహాత్మక ఆలోచనలతో చెన్నైని అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీగా తీర్చిదిద్దడంలో ఫ్లెమింగ్ కీలక పాత్ర పోషించాడు. వీడ్కోలు సందర్భంగా ఫ్లెమింగ్ భావోద్వేగానికి లోనయ్యాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో కలిసి గడిపిన ప్రతి క్షణం తన కోచింగ్ జీవితంలో చిరస్మరణీయమని పేర్కొన్నాడు. జట్టుతో ఎన్నో విజయాలు, సవాళ్లు, మరపురాని అనుభవాలు పంచుకున్నానని, సీఎస్‌కే ఎప్పటికీ తన హృదయానికి దగ్గరగా ఉంటుందని చెప్పాడు. భవిష్యత్తులో కూడా చెన్నై జట్టుకు తన మద్దతు కొనసాగుతుందని వెల్లడించాడు.

ప్రపంచ నంబర్--1 టెన్నిస్ స్టార్ జానిక్ సిన్నర్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. వింబుల్డన్ 2026 పురుషుల సింగిల్స్ ఫైనల్లో జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించి వరుసగా రెండో ఏడాది టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. చారిత్రాత్మక సెంటర్ కోర్టులో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో సిన్నర్ 6-7(7), 7-6(2), 6-3, 6-4 తేడాతో విజయం సాధించాడు.



## వరుసగా రెండోసారి వింబుల్డన్ ఛాంపియన్‌గా సిన్నర్

**లండన్, జూలై 13:**
ప్రపంచ నంబర్--1 టెన్నిస్ స్టార్ జానిక్ సిన్నర్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నాడు. వింబుల్డన్ 2026 పురుషుల సింగిల్స్ ఫైనల్లో జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించి వరుసగా రెండో ఏడాది టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. చారిత్రాత్మక సెంటర్ కోర్టులో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో సిన్నర్ 6-7(7), 7-6(2), 6-3, 6-4 తేడాతో విజయం సాధించాడు. దాదాపు మూడు గంటల 46 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో అసాధారణ ఆటతీరు, మానసిక దృఢత్వంతో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇద్దరు ఆటగాళ్లు హోరాహోరీగా పోటీపడ్డారు. తొలి సెట్‌ను టైబ్రేక్‌లో జ్వెరెవ్ గెలుచుకుని ఆధిక్యం సాధించినా, రెండో సెట్‌లో సిన్నర్ అదే స్థాయిలో ప్రతిస్పందించి టైబ్రేక్‌లో విజయం సాధించి మ్యాచ్‌ను సమం చేశాడు. అనంతరం మూడో, నాలుగో సెట్లలో ప్రత్యర్థిపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించిన సిన్నర్ కీలక బ్రేక్ పాయింట్లను సద్వినియోగం చేసుకుని వరుస సెట్లను సొంతం చేసుకున్నాడు.




## 'కొరియన్ కనకరాజు' టీజర్‌కు
# ప్రభాస్ శ్రీకారం

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న వైవిధ్యభరిత చిత్రం 'కొరియన్ కనక రాజు'కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ చిత్రంలోని 'కిమ్‌చి కారం' టీజర్‌ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. సోమవారం సాయంత్రం 4.05 గంట లకు సామాజిక మాధ్యమాల వేదికగా టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది.**

హైదరాబాద్, జూలై 13 :
'కొరియన్ కనకరాజు ప్రపంచాన్ని మీకు పరిచయం చేయడానికి రెబల్ స్టార్ ప్రభాస్ వస్తున్నారు' అంటూ చిత్రబృందం ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ ద్వారా సినిమాలో వరుణ్ తేజ్ పాత్ర, ఆయన హావభావాలు, నటన శైలి ఎలా ఉండబోతుందో ప్రేక్షకులకు పరిచయం చేయనున్నట్లు సమాచారం. 'భారత--కొరియా వినోదం' అనే భావనతో రూపొందుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

ఈ చిత్రానికి గాంధీ మేర్లపాక దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్, టీ-సిరీస్ సౌత్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాతలుగా రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి వ్యవహరిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మాణ భాగస్వామిగా ఉండటంతో ప్రభాస్ ఈ టీజర్‌ను విడుదల చేయడానికి ముందుకు వచ్చినట్లు సినీ వర్గాల్లో



## ఒక్క రాత్రిలో తొమ్మిది సినిమాలు కోల్పోయా

ముంబై, జూలై 13 :
ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా గుర్తింపు పొందిన విద్యా బాలన్ తన సినీ జీవిత ప్రారంభంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు వెల్లడించారు. ఒక సినిమా ఆగిపోవడంతో తనపై "ఐరన్ లెగ్" అనే ముద్ర వేసి, ఒక్క రాత్రిలోనే తొమ్మిది చిత్రాల నుంచి తొలగించారని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాట్లాడిన విద్యా బాలన్, తన సినీ ప్రయాణం ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్నారు. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ సరసన 'చక్రం' చిత్రంలో నటించే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అయితే చిత్రీకరణ ప్రారంభమైన కొద్ది రోజులకే అనివార్య కారణాలతో ఆ సినిమా నిలిచిపోయిందని చెప్పారు.

ఆ సినిమా ఆగిపోవడానికి తానే కారణమని కొందరు ప్రచారం చేశారని, దీంతో తనపై "ఐరన్ లెగ్" అనే ముద్ర వేశారని విద్యా బాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రచారం కారణంగా ఒక్క రాత్రిలోనే తొమ్మిది సినిమాల నుంచి తనను తొలగించారని తెలిపారు. ఆ సమయంలో తాను తీవ్ర మానసిక వేదన అనుభవించినట్లు చెప్పారు.

అయితే వాస్తవానికి సినిమా ఆగిపోవడానికి తనకు ఎలాంటి సంబంధం లేదని, దర్శకుడు, మోహన్‌లాల్ మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాల వల్లే ఆ ప్రాజెక్టు నిలిచిపోయిందని విద్యా బాలన్ స్పష్టం చేశారు.

## 'అక్కినేని కుటుంబంలో బెస్ట్ యాక్టర్ అఖిలే'


హైదరాబాద్, జూలై 13 :
అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకెళ్తుండగా, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సినిమా చూసిన అనంతరం అఖిల్ నటనపై ప్రశంసల వర్షం కురిపించిన ఆయన, అక్కినేని కుటుంబంలోనే అఖిల్ అత్యుత్తమ నటుడని వ్యాఖ్యానించారు. 'లెనిన్' విడుదలైన వెంటనే అఖిల్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ రామ్ గోపాల్ వర్మ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. దీనికి స్పందించిన అఖిల్, "ధన్యవాదాలు సార్.. దయచేసి సినిమా చూడండి" అంటూ మర్యాదపూర్వ కంగా స్పందించాడు. ఈ సంభాషణ అభిమానులను ఆకట్టుకోగా, సినిమా చూసిన తర్వాత ఆర్జీవీ చేసిన తాజా వ్యాఖ్యలు మరింత వైరల్‌గా మారాయి. సినిమా వీక్షించిన అనంతరం రామ్ గోపాల్ వర్మ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, "ఇప్పుడే 'లెనిన్' చూశాను. సినిమా అద్భుతంగా ఉంది. ముఖ్యంగా అఖిల్ నటన ఎంతో ఆకట్టుకుంది. అక్కినేని కుటుంబంలోనే అతడే అత్యుత్తమ నటుడు అని ఇప్పుడు నమ్ముతున్నాను. ఇది నాగార్జున మీద ఒట్టు వేసి చెబుతున్నాను" అంటూ ప్రశంసించారు. సాధారణ సన్నివేశాల్లో కూడా అఖిల్ సహజమైన నటన కనబరిచాడని, భావోద్వేగ సన్నివేశాల్లో అతని అభినయం మరింత మెప్పించిందని ఆర్జీవీ పేర్కొన్నారు. నటుడిగా అఖిల్‌లోని పూర్తి సామర్థ్యాన్ని ఈ సినిమా బయటపెట్టిందని కొనియాడారు. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరిని కూడా ఆర్జీవీ ప్రత్యేకంగా అభినందించారు. అఖిల్‌కు ఇలాంటి బలమైన పాత్రను రూపొందించి, అతని నటనను కొత్త కోణంలో ప్రేక్షకులకు పరిచయం చేసినందుకు దర్శకుడిని ప్రశంసించారు.






## 'మా ఇంటి బంగారం' ఓటీటీలోకి

హైదరాబాద్, జూలై 13 :
థియేటర్లలో ఘన విజయాన్ని అందుకుని భారీ వసూళ్లు సాధించిన సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కుటుంబ కథ, యాక్షన్, భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందిన ఈ చిత్రం సమంత కెరీర్‌లోనే అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. తెలుగు హీరోయిన్లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందింది. దర్శకురాలు నందిని రెడ్డి, సమంత కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రం కావడంతో ఈ సినిమాపై విడుదలకు ముందే భారీ అంచనాలు నెలకొన్నాయి.




## మూడు రోజుల్లో అఖిల్‌కు భారీ విజయం

హైదరాబాద్, జూలై 13 :
అక్కినేని అఖిల్ కెరీర్‌లో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భారీ వాణిజ్య విజయం ఎట్టకేలకు 'లెనిన్' రూపంలో దక్కింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ పీరియాడిక్ గ్రామీణ ప్రతీకార కథా చిత్రం విడుదలైన తొలి ఆట నుంచే బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకెళ్తోంది. కథానాయికగా భాగ్యశ్రీ బోర్సే నటించిన ఈ చిత్రంలో అఖిల్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి.

విడుదలైన మొదటి రోజే భారీ ప్రారంభ వసూళ్లు సాధించిన 'లెనిన్' రెండో రోజు కూడా అదే జోరును కొనసాగించింది. అయితే మూడో రోజు మరింత ఎక్కువ వసూళ్లు నమోదు చేయడం సినీ వాణిజ్య వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. ముఖ్యంగా టికెట్ ధరల్లో ఎలాంటి పెంపు లేకుండానే తొలి రెండు రోజుల కంటే అధిక వసూళ్లు సాధించడం సినిమాకు ప్రేక్షకుల నుంచి లభిస్తున్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది. తాజా లెక్కల ప్రకారం, 'లెనిన్' ప్రపంచవ్యాప్తంగా కేవలం మూడు రోజుల్లోనే రూ.61.1 కోట్లకు పైగా స్థూల వసూళ్లు సాధించి అఖిల్ సినీ జీవితంలోనే అత్యంత భారీ విజయంగా నిలిచింది. విడుదలకు ముందు ఉన్న అంచనాలను మించి సినిమా ప్రదర్శన కొనసాగుతుండటంతో చిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తోంది. సినిమాలోని బలమైన కథ, గ్రామీణ నేపథ్యం, భావోద్వేగ సన్నివేశాలు, యాక్షన్ ఘట్టాలు, అఖిల్ నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంచి నోటి మాట ప్రచారం కూడా చిత్ర విజయానికి ప్రధాన కారణంగా నిలిచిందని పేర్కొంటున్నారు. కుటుంబ ప్రేక్షకులు కూడా పెద్ద సంఖ్యలో థియేటర్లకు వస్తుండటంతో వసూళ్లు మరింత పెరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జునతో పాటు ప్రముఖ నిర్మాత నాగ వంశీ సంయుక్తంగా నిర్మించారు.



## సాయి పల్లవి వదులుకున్న చిత్రం ఇదేనా?

హైదరాబాద్, జూలై 13 :
లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి తన సహజ నటన, విభిన్న పాత్రల ఎంపికతో తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. గ్లామర్‌కు దూరంగా ఉంటూ కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను మాత్రమే ఎంచుకుంటూ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంటున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఆమెకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రచారం ప్రకారం, విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'డియర్ కామ్రేడ్' చిత్రంలో తొలుత కథానాయికగా సాయి పల్లవినే ఎంపిక చేసినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. సినిమాలో పెదవుల ముద్దు సన్నివేశాలు ఉండటంతో ఆమె ఆ చిత్రంలో నటించడానికి నిరాకరించినట్లు ప్రచారం జరుగుతోంది. అనంతరం ఆ అవకాశం రష్మిక మందన్నకు వెళ్లినట్లు చెప్పుకుంటున్నారు. అయితే ఈ వార్తలపై చిత్రబృందం గానీ, సాయి పల్లవి గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.